క్లుప్తంగా

యూకలిప్టస్ చెట్ల ఫలసాయానికి వేలం..



వేలం నిర్వహిస్తున్న కార్యదర్శి సుబ్రహ్మణ్యం

కోటవురట్ల : యూకలిప్టస్ చెట్ల ఫలసాయానికి నిర్వహించిన వేలానికి మంచి స్పందన వచ్చింది. వేలంలో ఫలసాయాన్ని దక్కించుకునేందుకు వ్యాపారులు పోటీపడ్డారు. స్థానిక గ్రామ సచివాలయంలో బుధవారం వేలం నిర్వహించారు. ఈవోపీఆర్డీ భానోజీరావు, కార్యదర్శి సుబ్రహ్మణ్యం వేలం నిర్వహించగా పలువురు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈవోపీఆర్డీ మాట్లాడుతూ కోటవురట్ల గ్రామ పంచాయతీ పరిధి సర్వే నంబరు 316లో సుమారు 470 టన్నుల యూకలిప్టస్ చెట్లకు వేలం నిర్వహించినట్టు తెలిపారు. సర్వసిద్ధి గణేష్ అనే వ్యక్తి రూ.21.90 లక్షలకు వేలం దక్కించుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నాగులాపల్లి ఉప సర్పంచ్‌గా రాజు

మునగపాక : మండలంలోని నాగులాపల్లి పంచాయతీ ఉప సర్పంచ్‌గా గోసాల రాజు నియమితులయ్యారు. ఇంతవరకు ఉప సర్పంచ్‌గా పనిచేసిన ఆడారి దానకృష్ణ తన పదవికి రాజీనామా చేశారు. గత పంచాయతీ ఎన్నికల్లో జరిగిన ఒప్పందం మేరకు ముందు రెండున్నరేళ్ల పాటు దానకృష్ణ ఉప సర్పంచ్‌గా కొనసాగాలని ఆఖరి రెండున్నరేళ్ల పాటు గోసాల రాజు ఉప సర్పంచ్‌గా కొనసాగించేలా గ్రామంలోని రాజకీయ పార్టీలకు చెందిన నేతలు చేసుకున్న ఒప్పందంలో భాగంగా బుధవారం రాజు ఉప సర్పంచ్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ఉప సర్పంచ్ రాజును అలాగే ఇంతవరకు ఉప సర్పంచ్‌గా సేవలందించిన దానకృష్ణను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.

నేటి నుంచి ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం

కోటవురట్ల: ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు తెలిపారు. మండలంలో ఈ నెల 9వ తేదీ నుంచి 23వ తేదీ వరకు మొదటి విడతగా 9 గ్రామాలలో నిర్వహించనున్నట్టు తెలిపారు. 9న చౌడువాడ, 10న పందూరు, 14న రాజుపేట, 15న కైలాసపట్నం, 16న కోటవురట్ల-1, 17న కోటవురట్ల-2, 20న లింగాపురం, 21 తంగేడు, 22న సుంకపూరు, 23న యండపల్లి గ్రామాలలో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాలలో భాగంగా ఆయా గ్రామాలలో సంక్షేమ పథకాలు లబ్ధి, అభివృద్ధిని వివరిస్తూ శిలా ఫలకాలు ఏర్పాటు చేసి ఇంటింటికీ వారికి కలిగిన మేలును వివరిస్తారని తెలిపారు.

యలమంచిలి(అనకాపల్లి రూరల్): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి గత చంద్రబాబు పాలనకు, ఇప్పటి జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు తేడా ఎత్తి చూపేందుకు గురువారం నుంచి యలమంచిలి పట్టణం,మండలంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం ప్రారంభంకానుంది. ఈ నెల 9వ తేదీ నుంచి 23 వ తేదీ వరకు కొనసాగనుంది.తొలి రోజున పట్టణంలోని నెహ్రూనగర్,మండలంలోని షేక్లిపాలెం సచివాలయాల పరిధిలో నిర్వహిస్తారని పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బొద్దపు ఎర్రయ్యదొర తెలిపారు. ఆయా సచివాలయాల పరిధిలో పథకాల వారీగా ఆయా వ్యక్తులు పొందిన లబ్ధి వివరాలతో శిలాఫలకాలు,పార్టీ జెండాను ఆవిష్కరిస్తారు. ఇంటింటికీ వెళ్లి ఈ కార్యక్రమానికి ప్రజలను ఆహ్వానిస్తారు. కాగా నెహ్రూనగర్‌లో జరగనున్న కార్యక్రమాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే కన్నబాబురాజు ప్రారంభిస్తారు. దీనికి పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని ఎర్రయ్యదొర కోరారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

రాంబిల్లి: వాడపాలెం తీరం నుంచి అక్రమంగా తీరం ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని ఆయా ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్టు ఎస్ఐ ధీనబంధు తెలిపారు. వాడపాలెం తీరం నుంచి ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించామని ఎస్ఐ తెలిపారు. తీరం ఇసుకను తరలించడం నేరమన్నారు. అలాగే తీరం ఇసుకను గానీ శారద నదీ ప్రాంతాల నుంచి గానీ అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

ఓటర్ల జాబితాలో సవరణలకు వచ్చే నెల 9 వరకు అవకాశం

అచ్యుతాపురం(అనకాపల్లి): కొత్త ఓటర్ల నమోదులో మార్పులు,చేర్పులకు డిసెంబర్ 9 వరకూ గడువు ఉందని యలమంచిలి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి మనోరమ పేర్కొన్నారు.అచ్యుతాపురం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సచివాలయ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆమె పలు సూచనలు చేశారు. తహసీల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో విజయలక్ష్మి పాల్గొన్నారు.

మళ్లీ జగనన్నే సీఎం కావడం ఖాయం

- నాలుగున్నరేళ్లలో హామీలన్నీ అమలు
- అన్ని వర్గాలకు సమప్రాధాన్యం
- ఇంటింటా సంక్షేమం.. ఊరూరా అభివృద్ధి
- ఎన్ని పార్టీలు ఏకమైనా వైఎస్సార్‌సీపీకి ఎదురులేదు
- ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

పాయకరావుపేట : రాష్ట్రానికి మరలా జగనన్నే ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మండలంలో మంగవరం గ్రామంలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు అధ్యక్షతన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, ఎమ్మెల్సీ డి.వి.సూర్యానారాయణరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు పార్టీలకు, కులాలకు అతీతంగా ప్రవేశ పెడుతున్నారన్నారు. ప్రతి ఇంటిలోను ప్రతి వ్యక్తికి ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు. పథకాలు కొనసాగాలన్న, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న మరలా జగనే ముఖ్యమంత్రి కావాలన్నారు. అందుకోసం నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. గత ఎన్నికల్లో 32 వేలు మెజార్టీతో తనను గెలిపించారన్నారు. జీవితాంతం తాను జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉంటానని అన్నారు. సమావేశంలో మరో ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యానారాయణరాజు మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలో లేనప్పటికీ జగన్‌మోహన్ రెడ్డి ప్రజల కష్ట సుఖాలను తెల్సుకోవడం కోసం పాదయాత్ర చేసి, పాదయాత్రలో వచ్చిన సమస్యలనే ఎన్నికల మేనిఫెస్టోగా తీర్చిదిద్దారన్నారు. 2019లో పార్టీ అధికారంలోనికి వచ్చిందని 151 సీట్లు సాధించడం జరిగిందన్నారు. ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, మేనిఫెస్టో ప్రకారం హామీలు నేరవేర్చిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. గడచిన నాలుగున్నరేళ్లలో ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. దేశంలో ఎస్సీ, బీసీ, ఓసి, మైనార్టీ వర్గాలకు ఉప ముఖ్యమంత్రి పదవులు కల్పించిన ఘనత కూడా జగన్‌కే దక్కిందన్నారు. 53 కులాలకు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేశారన్నారు. 50 శాతం మహిళలకు పదవులు కల్పించారన్నారు.

ఈ నెల 9 నుంచి జరగబోయే కార్యక్రమాల్లో నాయకులు, అధికారులు కలిసి ఆయా గ్రామాల్లో ప్రజలు పొందుతున్న పథకాలు, అభివృద్ధి ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి గ్రామంలో జెండా పండగ కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నేరవేర్చకపోవడం వల్లనే చంద్రబాబును రాష్ట్ర ప్రజలు నమ్మడం లేదన్నారు. ఎన్ని పార్టీలు ఏకమైనా సరే రానున్న ఎన్నికల్లో కూడా అందరం కలిసి పార్టీని గెలిపించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. త్వరలోనే బస్సు యాత్ర కూడా జిల్లాలో ఉంటుందన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 98 శాతం నేరవేర్చారన్నారు. ఈ నెల 9 నుంచి గ్రామాల్లో జరగబోయే ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని అందరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యేకు మండలంలో 13600 ఓట్లు మెజార్టీ ఇచ్చామని, రానున్న ఎన్నికల్లో 15 వేలు మెజార్టీ ఇవ్వాలన్నారు.

ఈ సమావేశంలో జెడ్పీటీసీ లంక సూరిబాబు, ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు, పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లి శ్రీను, పాయకరావుపేట, నామవరం పీఏసీఎస్ అధ్యక్షుడు దేవవరపు రాజేష్ ఖన్నా, కె.కె.ఆర్.ఎస్ లత, పాయకరావుపేట ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, మండల బిసి సెల్, ఎస్సీ సెల్ యూత్ అధ్యక్షులు పక్కుర్తి లోకుమార్, బోడపాటి గోవిందు, నీలాపు చిరంజీవి రెడ్డి, పార్టీ జిల్లా బిసి సెల్ కార్యదర్శి వై.అన్నవరం, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు దేవవరపు వెంకటేశ్వరరావు, పాల్మన్‌పేట, పీఎల్‌పురం, మంగవరం, గోపాలపట్నం, సత్యవరం, మాసాహేబుపేట సర్పంచ్‌లు కోడ కోటేశ్వరరావు, వంగలపూడి రామారావు, పస్సీరు బాబ్జి, సకిలేటి రాము, పడాల దివాణం, గెడ్డమూరి శ్రీనివాసరావు, ఎంపిటీసీలు యాగదాసు శేఖర్, కొంతం నరేష్, పల్యాల రామలక్ష్మి లక్ష్మణ్, నీలాపు మహేష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పల్లేల స్వామి, లీడ్ క్యాప్ డైరెక్టర్ వేమగిరి కళ్యాణి లక్ష్మణరావు, నియోజకవర్గ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధి కొంకిపూడి రామకృష్ణ, జె.సి.ఎస్ బొలిశెట్టి శ్రీను, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విరమించుకోవాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాబ్జి



యలమంచిలిలో నిరసన తెలుపుతున్న ఏఎస్ఎఫ్ఐ నాయకులు

యలమంచిలి : స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని జిల్లా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు బి.బాబ్జి అన్నారు. బుధవారం యలమంచిలి పట్టణంలో రాష్ట్ర వ్యాప్త బంద్ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ వ్యతిరేకంగా నేటికి వెయ్యి రోజులు అవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పిలుపినివ్వడంతో బంద్ నిర్వహించడం జరిగిందని అలాగే ఎంతో మంది ప్రాణాలు అర్పించి ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడం అన్యాయమని అన్నారు. కడప స్టీల్‌ప్లాంట్ నిర్మాణం వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు చరణ్, ధనరాజు, వరహాలు, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు కేశవ, శ్రీను, కవిత పాల్గొన్నారు.

దిమిలి పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా రామారావు



రామారావుకు ధ్రువీకరణ పత్రం అందిస్తున్న సుకుమారవర్మ

రాంబిల్లి: దిమిలి పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా గోకివాడ గ్రామానికి చెందిన సి. రామారావును నియమించారు. ఈ మేరకు బుధవారం డీసీసీబీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమారవర్మ నియామక పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు(కన్నబాబు) సిఫారసు మేరకు ఈ కమిటీని ప్రభుత్వం నియమించింది. త్రీమెన్ కమిటీలో రామారావు చైర్‌పర్సన్ కాగా సభ్యులుగా కట్టుబోలుకు చెందిన కె.రాము, కొప్పుగొండుపాలేనికి ఆర్. వీరాస్వామిలను నియమించారు.కార్యక్రమంలో జెడ్పీటీసీ ధూళి నాగరాజు, గోకివాడ సర్పంచ్ నీరుకొండ శారద సూర్యనారాయణ సోమలింగపాలెం వార్డు కౌన్సిలర్ కర్రి శివ, ఎంపీటీసీ అల్లవరపు బాబ్జి, ద్వారాపురెడ్డి గోవింద, నందవరకు రాఘవ పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులే శ్రేయస్కరం



పల్లపు ఆనందపురంలోని పాఠశాలను సందర్శించిన జిల్లా గణాంకాధికారి రామారావు

మునగపాక : మండలంలోని పల్లపు ఆనందపురం ప్రాథమిక పాఠశాలను బుధవారం జిల్లా గణాంకాధికారి రామారావు సందర్శించారు. ముందుగా విద్యార్థుల హాజరు పుస్తకం పరిశీలించారు. అలాగే పిల్లల పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకోవాలన్నారు.

పాఠశాలల్లో అమలవుతున్న జగనన్న గోరుముద్ద పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని ప్రయివేటు స్కూళ్లలో చేరి ఆర్థిక ఇబ్బందులకు గురికావద్దన్నారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న వైద్య సేవలపై దృష్టి సారించాలన్నారు. హెచ్ఎం కృపావతి, సర్పంచ్ కర్రి పెదబ్బాయి, సీఆర్పీ లక్ష్మీనారాయణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బంద్ ప్రశాంతం



రాంబిల్లిలో విద్యార్థుల మానవహారం

రాంబిల్లి: మండలంలో బుధవారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా పాఠశాలలు మూతబడ్డాయి. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ వద్దని, కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలన్న డిమాండ్లతో ఈ బంద్ నిర్వహించారు. వీరికి సీఐటీయూ మద్దతు తెలిపింది. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జి. దేముడునాయుడు మాట్లాడుతూ, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు కేంద్ర ప్రభుత్వం పూనుకోవడం దుర్మార్గమన్నారు. దీనిపై తాము పోరాడతామన్నారు. రాంబిల్లిలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు రాము, పవన్‌కుమార్, కాశీయ, వై. దేముడు పాల్గొన్నారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురంలో విద్యా సంస్థల బంద్ బుధవారం విజయవంతం అయ్యింది.విశాఖ స్టీల్‌ను రక్షించుకునేందుకు ప్రారంభించిన ఉద్యమానికి వేయి రోజులు పూర్తయిన సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్‌కు విద్యా సంస్థలు స్వచ్ఛందంగా సహకరించాయి.సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

పాయకరావుపేటలో...

పాయకరావుపేట : పట్టణంలో బుధవారం పాఠశాలలు బంద్ కార్యక్రమం ప్రశాంతంగా జరిగినట్లు ఏఐఎస్ఎఫ్ జగదీష్ తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయవద్దని, కడప స్టీల్‌ప్లాంట్ త్వరగా నిర్మాణం చేపట్టాలన్న నినాదంతో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ సంఘాల పట్టణంలో పాఠశాలలు బంద్‌ను చేపట్టారు. అనంతరం మెయిన్‌రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు జగదీష్, గోశాల రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

హెచ్ఐవీపై అవగాహన కార్యక్రమం

పాయకరావుపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీమ్ ఆధ్వర్యంలో పాయకరావుపేట మండలం పీఎల్ పురం గ్రామంలో మొబైల్ ఐసీటీసీ వ్యాన్ ద్వారా గ్రామంలో వున్న ప్రజలకు నో యువర్ స్టేటస్ అనే నినాదంతో హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పడాల సోమన్నదొర, ఎంఎల్ హెచ్‌పి సిహెచ్.కళ్యాణి, ఏఎన్ఎం వి.ఎం.ఎస్ లక్ష్మి, సచివాలయ సిబ్బంది, లింక్ వర్కర్ జిసిహెచ్ నర్సింగరావు, మొబైల్ ఐసీటీసీ ఎల్‌టి కిషోర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా గౌరీపరమేశ్వరుల నిలుపు మహోత్సవం



మూలపేటలో గౌరీ పరమేశ్వరుల నిలుపు మహోత్సవం

మునగపాక : మండలంలోని మూలపేటలో బుధవారం రాత్రి గౌరీ పరమేశ్వరుల నిలుపు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గౌరీ పరమేశ్వరుల విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించి ఆలయంలో నిలుపు మహోత్సవం చేపట్టారు. సర్పంచ్ భీశెట్టి గంగప్పలనాయుడు,మాజీ ఉప సర్పంచ్ కాశీరావు, పెద్దలు శరగడం నాగేశ్వరరావు,బొడ్డేడ ఆదికుమార్,భీశెట్టి నాగేశ్వరరావు,కాండ్రేగుల నాగేశ్వరరావు,సత్తిబాబు కార్యక్రమంలో పాల్గొన్నారు.

హరిపాలెం ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా అప్పలనాయుడు

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని హరిపాలెం గ్రామ ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా మారిసెట్టి అప్పలనాయుడును బుధవారం ఎన్నుకున్నారు. కార్యదర్శిగా కసిరెడ్డి పరదేశినాయుడు, సభ్యులుగా కాండ్రేగుల వెంకట్, కాండ్రేగుల వీరునాయుడు, బండారి సత్తిబాబు, మళ్ల ప్రకాశ్, కాండ్రేగుల పారునాయుడు, మారిసెట్టి అనంత, పెంటకోట సత్తిబాబు ఎన్నికయ్యారు. ఏడాది పాటు గ్రామంలో జరిగే ఉత్సవాలు ఈ కమిటీ పర్యవేక్షణలో జరగనున్నాయి.

అచ్యుతాపురంలో 21 సీసీ కెమెరాల ఏర్పాటు



సీసీ కెమెరాలను ప్రారంభించిన అతిథులు

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం పట్టణ పరిధిలో 21 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఏసియన్ పెయింట్స్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ సీసీ కెమెరాలను ఏసియన్ పెయింట్స్ ప్రతినిధులు బి.జగన్నాథ్, టి.వి.సృజిత్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐ మురళీరావు, ఎస్ఐ సన్యాసినాయుడు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి



వాడ్రాపల్లిలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మునగపాక : బాల్య వివాహాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు కోరారు. మండలంలోని వాడ్రాపల్లిలో బుధవారం బాల్య వివాహాల కారణంగా జరిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం నూకరాజు మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కూడా కఠిన చర్యలు ఉంటాయన్నారు. మై చాయిస్ ఫౌండేషన్, ఆర్‌డీఎస్ఎస్ఎస్ సంయుక్త నిర్వహణలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గుండెలో జగన్నినాదం



వివరాలు వెల్లడిస్తున్న జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్

నక్కపల్లి: ప్రతి గుండెలోను జగన్నినాదం ప్రతిధ్వనిస్తోందని జగనన్న మళ్లీ రెండోసారి ముఖ్యమంత్రి కావడం చారిత్రక అవసరమని, పాయకరావుపేట శాసన సభ్యుడు గొల్ల బాబూరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. బుధవారం నక్కపల్లి సుబ్బరామిరెడ్డి కల్యాణ మండపంలో మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు అవసరమో ప్రజలకు తెలియజేయడం వారి నుంచి సమాధానాలు రాబట్టడం కోసమే ఈ నెల 9 నుంచి (గురువారం)నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రతి సచివాలయంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యేతోపాటు, మండల ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులంతా సచివాలయం వద్దకు వెళ్లి గ్రామంలో మనందరి ప్రభుత్వం వచ్చాక అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించే బోర్డులు ప్రదర్శిస్తారన్నారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. తదుపరి సచివాలయంలోనే రాత్రి బస చేస్తారన్నారు. మరుసటి రోజు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్నం సంక్షేమ పథకాలు అందాయా లేదా, 2014లో చంద్రబాబు ఇచ్చిన హామీలు, 2019 జగనన్న ఇచ్చిన హామీలు వీటిలో ఎవరు ఎన్ని నెరవేర్చారు ఇద్దరి మధ్య తేడా ఏంటీ ఇచ్చిన మీలు ఎవరు నెరవేర్చారనే ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డీవి సూర్యనారాయణరాజు, పార్టీ జిల్లా కార్యదర్శి లొడగల చంద్రరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు యలమంచిలి తాతబాబు, సింహాచలం దేవస్థానం డైరెక్టర్ శేషారత్నం, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి, జేసిఎస్ జిల్లా కన్వీనర్ గోవిందు, మండల కన్వీనర్ వియ్యపు శ్రీను, బూత్‌కమిటీల ఇన్‌చార్జ్ రామకృష్ణ, సర్పంచ్‌లు నర్సింహమూర్తి, అప్పలరాజు, రమణ, శ్రీను,కృష్ణ,, ముస్సీసా,ఎంపీటీసీలు బచ్చలరాజు, దేముళ్లు పాల్గొన్నారు.

చదువులో రాణించాలంటే ఆరోగ్యవంతంగా ఉండాలి

మునగపాక హైస్కూల్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి



మునగపాక హైస్కూల్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ రవి పటాన్‌శెట్టి

మునగపాక : విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్ననాడే చదువుపై దృష్టి సారించగలరని జిల్లా కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి పేర్కొన్నారు. మునగపాక జిల్లా పరిషత్ హైస్కూల్‌ను ఆయన బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల హాజరు శాతంతో పాటు జగనన్న గోరు ముద్ద పథకం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులు బలంగా ఉండేందుకు తీసుకుంటున్న పోషకాహారం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజూ విద్యార్థులు రక్తం చేసే మందులు మాత్రలు వేసుకోవాలన్నారు. చదువుపై దృష్టి సారించాలంటే ముందు ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు. ఎప్పటికపుడు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని వైద్యాధికారి ప్రవళికను ఆదేశించారు. అలాగే పీహెచ్‌సీ స్థాయిలో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. పోషక విలువలతో కూడిన ఆహారం శ్రేయస్కరమన్నారు. డీఈవో వెంకటలక్ష్మమ్మ, డీఎంహెచ్‌వో డాక్టర్ హేమంత్ ఆయన వెంట పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

యలమంచిలి : పట్టణంలో అభివృద్ధి పనుల నిర్మాణాలు వేగవంతం చేయాలని డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్‌వర్మ అధికారులను కోరారు. బుధవారం ఆయన యలమంచిలి పట్టణంలో రూ.85 లక్షలతో కొమ్మాయి గుండం చెరువు వాకింగ్ ట్రాక్ నిర్మాణ ఆధునికీకరణ పనుల పురోగతిని ఆయన అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి పరిశీలించారు. వాకింగ్ ట్రాక్ నిర్మాణంపై అధికారులను అడిగి సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అర్రెపు గుప్తా, బెజవాడ నాగేశ్వరావు, కో ఆప్షన్ సభ్యుడు దూది నర్సింహామూర్తి, మున్సిపల్ డీఈ వీరయ్య పాల్గొన్నారు.

ముగిసిన గిరిజన యువ సమ్మేళనం



ధ్రువ పత్రాలు అందిస్తున్న అధికారులు

రాంబిల్లి : సెజ్‌లో గల ఎంఎస్ఎంఈ కేంద్రంలో బుధవారం వారం రోజులపాటు నిర్వహించిన గిరిజన యువ సమ్మేళనం ముగిసింది. ఇందులో భాగంగా ఒడిశా, బీహార్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి 200 మంది గిరిజన యువతీ యువకులకు వారం రోజులు పాటు ఈ శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో భాగంగా నృత్య పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎంఎస్ఎంఈ డిప్యూటీ జనరల్ మేనేజర్ జి. ప్రసాదరెడ్డి నగదు బహుమతులు అందజేసారు. అలాగే శిక్షణకు హాజరైన గిరిజన యువతీ యువకులకు ధ్రువ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాదరెడ్డి మాట్లాడుతూ గిరిజన యువత బాగా చదువుకొని నైపుణ్యం సంపాదించి ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు. దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. వారం రోజులు పాటు ఈ శిక్షణ విజయవంతంగా సాగిందన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం ఎ.పి.ఎస్ రామ్‌ప్రసాద్, జిల్లా యువజన అధికారి జి.మహేశ్వరరావు పాల్గొన్నారు.

అక్రమంగా టపాసులు విక్రయిస్తే చర్యలు



సీఐ షేక్ గఫూర్



సీఐ అప్పన్న

యలమంచిలి(అనకాపల్లి రూరల్): టపాసులు అక్రమంగా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని యలమంచిలి సీఐ షేక్ గఫూర్ హెచ్చరించారు. లైసెన్సుదారులు మాత్రమే టపాసులు విక్రయించాలన్నారు. దీపావళిని పురస్కరించుకుని టపాసుల విక్రయాల నిబంధనలపై సీఐ మాట్లాడుతూ శాశ్వత లేదా తాత్కాలిక లైసెన్సు కలిగిన దుకాణాల్లో మాత్రమే టపాసులు అమ్మాలన్నారు. రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, అగ్నిమాపక తదితర శాఖల నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు. జనసంచారం లేని ప్రాంతాల్లో మాత్రమే టపాసుల లోడింగ్, అన్‌లోడింగ్ చేయాలని సూచించారు. నిబంధనలు పక్కాగా పాటించాలని, నీరు, ఇసుక తదితర అగ్నిమాపక సామగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. టపాసుల దుకాణాల పరిసరాల్లో ఏమి చేయాలో? ఏమి చేయకూడదో తగు సూచనలు చేస్తూ బోర్డులను ప్రదర్శించాలన్నారు. సర్కిల్ పరిధిలో ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకున్నా..అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా, నిల్వ చేసినా దయల్ 100 లేదా సంబంధిత పోలీసు స్టేషన్‌కుగానీ,తన ఫోన్ నంబర్ 9440796079కు గానీ తెలపాలన్నారు.

నియమాలు పాటించాలి

నక్కపల్లి: బాణా సంచాను అనుమతి లేకుండా విక్రయించినా నిల్వ చేసినా చట్టప్రకారం కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తామని నక్కపల్లి సీఐ అప్పన్న హెచ్చరించారు. బుధవారం ఆయన నక్కపల్లిలో విలేకర్లతో మాట్లాడారు. బాణాసంచాను లైసెన్స్ కలిగిన దుకాణాల్లో మాత్రమే విక్రయించాలన్నారు. దుకాణ దారులు ప్రమాదాల నివారణకు నియమాలు పాటించాలన్నారు. తాత్కాలిక లైసెన్సుదారులు బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్లలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అగ్నిప్రమాదాలను నిలువరించేందుకు వీలుగా నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. జనావాసాలకు విద్యాసంస్థలకు ఆస్పత్రులకు దూరంగా బాణాసంచా విక్రయాలు నిర్వహించాలన్నారు.

తిమ్మరాజుపేటలో అయ్యప్ప మాలధారణలు



తిమ్మరాజుపేటలో మాలలు ధరించిన అయ్యప్ప భక్తులు

మునగపాక : మండలంలోని తిమ్మరాజుపేటలో బుధవారం అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో పలువురు భక్తులు మాలలు ధరించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య మాలలు ధరించి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మునగపాకలో కూడా బుధవారం పలువురు భక్తులు అయ్యప్ప మాలలు ధరించారు.